ఉజ్వల భవిష్యత్తుకు..

డ్యూయల్ డిగ్రీ పునాది



సదస్సుకు హాజరైన కేఎల్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాస రావు, నార్సింగి శ్రీచైతన్య కళాశాల ఏజీఎం డి.వెంకటేశ్వర్లు, నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే అడ్వర్టైజ్‌మెంట్ విభాగం ఏజీఎంలు రాజిరెడ్డి, రాములు, వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు

- పోటీ ప్రపంచంలో ముందస్తు ప్రణాళిక ఎంతో ప్రదానం
- లక్ష్యాన్ని నిర్దేశించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- ఉన్నత చదువులు, మెరుగైన ఉద్యోగావకాశాలు కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులకే సాధ్యం
- డిగ్రీ నాలుగేండ్లు కష్టపడి చదివితే.. 40 ఏండ్లు సుఖజీవితమే
- కేఎల్ యూలో ఒకేసారి రెండు కోర్సులు చదివే అవకాశం
- విద్యార్థులకు ఐదు ఫారెన్ లాంగ్వేజీలపై ఉచిత శిక్షణ
- ఆన్‌లైన్-ఆఫ్‌లైన్‌లో జేఈఈ బేసిక్ ఎగ్జామ్
- కేఎల్ యూనివర్సిటీ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాస రావు
- నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే, కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో భారీ సదస్సు
- నార్సింగి శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులకు అవగాహన
- పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు

మణికొండ, ఫిబ్రవరి 16 : పోటీ ప్రపంచంలో విద్యార్థులు ముందస్తు లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత చదువుల వైపు పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేఎల్ యూనివర్సిటీ ఆల్ ఇండియా అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాస రావు పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కేవీఎంఆర్ ప్రైడ్ గార్డెన్స్‌లో శుక్రవారం సాయంత్రం నార్సింగి లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులతో ''కేఎల్ యూనివర్సిటీ, నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే'' ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యావకాశాలు అనే అంశంపై 'లక్ష్యం-2024' పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ డా.జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటర్ పూర్తైన తర్వాత ఉన్నత ఉద్యోగావకాశాలకు ఎలాంటి ఉన్నత చదువులు ఎక్కడ చదవాలి అనే అంశాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులు సుస్థిరమైన లక్ష్యాలను తీసుకుని ఎక్కడ చదివితే తమ లక్ష్యాలు నెరవేర్చడం సాధ్యమవుతుందనే అంశాలను వెల్లడించారు. ఉన్నత చదువులు, మెరుగైన ఉద్యోగావకాశాలను పొందాలనుకునే విద్యార్థులు కేఎల్ యూనివర్సిటీని ధీమాగా ఎంచుకోవచ్చన్నారు. ఇంటర్ తర్వాత డిగ్రీ నాలుగేండ్లు కష్టపడి చదివితే ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకొని 40 ఏండ్లు సుఖంగా జీవించే అవకాశాలు ఉంటాయన్నారు. కేఎల్ యూనివర్సిటీలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేఎల్ యూనివర్సిటీలో డిగ్రీ(బీ.టెక్) చదివే విద్యార్థులకు ఒకేసారి రెండు కోర్సులను (డ్యూయల్ డిగ్రీ) చదివేలా అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. ప్రధానంగా బీటెక్ ఇంజినీరింగ్ విద్యార్థులకు సీఎల్ఈ బ్రాంచ్ ఒక్కటే ప్రామాణికం కాదన్నారు. సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్, మెకానికల్ ఇంజినీరింగ్ చదివే విద్యార్థులు కూడా బీటెక్ రెండవ సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చదివి ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ప్రస్తుతం పెద్ద పెద్ద ఇండస్ట్రీలలో మల్టీ డిసిప్లీనరి (బహుళ క్రమశిక్షణ) డిగ్రీ చదివిన వారికే అవకాశాలు అధికంగా వస్తున్నాయని చెప్పారు కేఎల్ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులు అత్యధికంగా 60లక్షల వేతనం తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా తమ యూనివర్సిటీలో రెండేండ్లు చదువుకున్న విద్యార్థి మిగతా రెండేండ్లు, మూడేండ్లు చదువుతున్న విద్యార్థి చివరి ఏడాది విదేశాల్లో తమకు అనుబంధంగా ఉన్న యూనివర్సిటీలో చదువుకునే అవకాశాన్ని కేఎల్ యూనివర్సిటీ మాత్రమే కల్పిస్తుందన్నారు. తమ యూనివర్సిటీలో చదివే విద్యార్థులకు ఐదు ఫారెన్ లాంగ్వేజీలను ఉచితంగా నేర్పిస్తున్నట్లు తెలిపారు. జేఈఈలో 95శాతం పర్సంటైజ్ సాధించిన వారికి కేఎల్ యూనివర్సిటీలో ఉచితంగా సీటును కేటాయిస్తుందన్నారు. కేఎల్ యూనివర్సిటీలో జేఈఈ బేసిక్ ఎగ్జామ్ ఆన్‌లైన్-ఆఫ్‌లైన్‌లో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి శ్రీచైతన్య కళాశాల ఏజీఎం డి.వెంకటేశ్వర్లు, నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే అడ్వర్టైజ్‌మెంట్ విభాగం ఏజీఎంలు రాజిరెడ్డి, రాములు, వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు హాజరై మాట్లాడుతున్న కేఎల్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాస రావు

నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే, కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు హాజరైన విద్యార్థులు

ఉజ్వలమైన భవిష్యత్తుకు సరియైన దారి

ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేఎల్ యూనివర్సిటీ యాజమాన్యం నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి. యూనివర్సిటీ ద్వారా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వారి ప్రమోషన్‌లో భాగమే అనుకున్నాను. కానీ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీలో చేరాలనుకునే విద్యార్థుల కోసం ''నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే దినపత్రిక''లు కేఎల్ యూనివర్సిటీతో కలిసి కొంతకాలంగా అవగాహన సదస్సును నిర్వహిస్తున్నాయి. ఇలాంటి సదస్సుల ద్వారా విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తుకు సరియైన మార్గం దొరుకుతుంది. ఇంటర్మీడియట్ పూర్తయిన తర్వాత ఏఏ కోర్సులలో చేరితే ఎలాంటి ప్రయోజనాలు కల్గుతాయనే అంశాలను కేఎల్ యూనివర్సిటీ యాజమాన్యం స్వచ్ఛందంగా సదస్సులను నిర్వహిస్తుండటం ఎంతో ఆదర్శనీయమైన నిర్ణయం. కమర్షియల్ సొసైటీ కాంపిటీషన్‌లో విద్యార్థులు కాన్ఫిడెన్స్, కమిట్మెంట్, కమర్షియల్‌గా ముందుకు సాగాలి. కేఎల్ యూనివర్సిటీ వారి పనితీరును చూస్తే ఖచ్చితంగా విద్యార్థులను ఉన్నతస్థాయికి చేర్చేందుకు శక్తివంచనలేకుండా పాటుపడుతుందని తెలుస్తుంది. ఖచ్చితంగా ఇలాంటి యూనివర్సిటీలలో విద్యార్థులు చేరితే వారి ఉజ్వల భవిష్యత్తు ఉన్నత శిఖరాలవైపు వెళ్తుందనడంతో ఎలాంటి అతిశయోక్తి లేదు.

- డి.వెంకటేశ్వర్లు, శ్రీ చైతన్య కళాశాలల ఏజీఎం, నార్సింగి క్యాంపస్

ఇంటర్మీడియట్ తర్వాత ఏం చదవాలో తెలుసుకున్నాం

కేఎల్ యూనివర్సిటీ నిర్వహించిన అవగాహన సదస్సు ద్వారా ఇంటర్ తర్వాత ఏం చదవాలో తెలుసుకున్నాం. భవిష్యత్తులో ఏవిధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై మంచి అవగాహన అందించారు. అత్యధిక ప్యాకేజీ పొందే కంపెనీలో స్థానాన్ని దక్కించుకునేందుకు ఇలాంటి సదస్సులు మాలాంటి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

-కె.నూతన్,
ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి

చాలా చక్కటి సదస్సు.. ఎంతో ఉపయోగకరమైనది

కేఎల్ యూనివర్సిటీ, ప్రముఖ దినపత్రికలు నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడేలతో కలిసి విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న అవగాహన సదస్సు మాలాంటి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంది. భవిష్యత్తులో ఎలాంటి కోర్సులు తీసుకుని చదవాలి. చదివిన తర్వాత కలిగే ప్రయోజనాలు ఎలా ఉంటాయనే అంశాలను స్పష్టంగా తెలుపడం మాకు సంతోషంగా ఉంది. అనుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు ఇదో చక్కటి అవకాశం.

-శశాంక్, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి

అగ్రిటెక్ సౌత్-2024లో మారుత్ డ్రోన్‌ల ప్రదర్శన

రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన అగ్రిటెక్ సౌత్-2024 ప్రదర్శనలో మారుత్ డ్రోన్ స్టార్టప్ ఏర్పాటు చేసిన ఏజీ365 డ్రోన్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ)/వ్యవసాయ యూనివర్సిటీ : రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమైన అగ్రిటెక్ సౌత్-2024 ప్రదర్శనలో హైదరాబాద్ డ్రోన్ స్టార్టప్ కంపెనీ కొత్తగా రూపొందించిన డ్రోన్‌లను ప్రదర్శించారు. వ్యవసాయ అవసరాల కోసం అత్యాధునిక ఫీచర్లతో రూపొందించిన ఏజీ365 డ్రోన్‌ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆవిష్కరించారని స్టార్టప్ వ్యవస్థాపకులు ప్రేమ్ కుమార్ విస్సాపత్ తెలిపారు. 22 నిమిషాల పాటు ఎగిరే శక్తి సామర్థ్యం తమ డ్రోన్‌లకు ఉందని తెలిపారు.

ఆనాథాశ్రమానికి ఎస్‌బీఐ వితరణ

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 16: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా బ్యాంకులు బాధ్యతాయుతమైన కార్పొరేట్ పౌరుడి పాత్రను పోషిస్తున్నాయని, సమాజం పట్ల సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నాయని ఎస్‌బీఐ రిటైల్ బిజినెస్, ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ వినయ్ ఎమ్ టోన్సె పేర్కొన్నారు. శుక్రవారం కోఠిలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్‌తో కలిసి మేడ్చల్‌లోని గౌడవెల్లి గ్రామంలోని కృషి అనాథాశ్రమానికి టాటా వింగర్ స్కూల్ బస్, ఓపెన్ జిమ్ పరికరాలను కోరుకొండ సైనిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం, సైకోరియన్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ రావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు టీఎస్ఆర్ ప్రసాద్, సభ్యులు బంగారు బాబు, రామ్ శేషు, హోమ్స్ రెసిడెంట్ డైరెక్టర్ కేఎస్ఆర్ కుమార్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించడంతో పాటు మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. సీసీ ఆపరేషన్స్ సీజీఎం సహదేవన్ రాధాకృష్ణన్, ఎన్‌డబ్ల్యూ-1 జీఎం మంజుశర్మ, ఎన్‌డబ్ల్యూ-2 జీఎం దేబాషిష్ మిత్ర, సీఏఓ జీఎం స్వామినాథన్, సీసీజీఆర్‌ఓ జీఎం విద్యారాజా, పీఎండీ జీఎం మనోజ్ కక్కర్, డీజీఎంలు, సీనియర్ మేనేజ్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్ డెవలప్‌మెంట్‌పై నిజాం కళాశాలలో సదస్సు

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 16 : ప్రపంచ మానవాళిని గడగడలాడించిన కొవిడ్ మహమ్మారిని ఎదుర్కోవడంతో పాటు నివారించడంలో కోవ్యాక్సిన్‌తో భారత్ బయోటెక్ సంస్థ చేసిన కృషి ఎంతో ఉన్నదని భారత్ బయోటెక్ క్వాలిటీ కంట్రోల్ హెడ్ డాక్టర్ బృందా గన్నేరు పేర్కొన్నారు. శుక్రవారం నిజాం కళాశాలలో వ్యాక్సిన్ డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ క్వాలిటీ అట్రిబ్యూట్స్ అనే అంశంపై ఒక్కరోజు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా, కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ డి.సాంబశివ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీజీ కోర్సుల పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 16 : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎంకామ్ (ఐఎస్), ఎంఎస్‌డబ్ల్యూ, ఎంలిబ్ఎస్సీ, ఎంజీఅండ్ ఎంసీ తదితర కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 12వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు.

- ఓయూ పరిధిలోని బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశారు.
- ఓయూ పరిధిలోని ఎంపీఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని, జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.వెయ్యి చొప్పున చెల్లించి వచ్చే నెల 12వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.
- ఓయూ పరిధిలోని బీఫార్మసీ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే రూ.200 అపరాధ రుసుముతో ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 17వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.
- ఓయూ పరిధిలోని అన్ని ఫ్యాకల్టీల పీహెచ్‌డీ కోర్స్ వర్క్ పరీక్షా ఫీజును వచ్చే నెల 11వ తేదీ వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పెద్ద చెరువు అభివృద్ధిపై హర్షం

పీర్జాదిగూడ మినీట్యాంక్ బండ్‌ను సందర్శించిన అధికారులు

పెద్ద చెరువు అభివృద్ధి, సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగితెలుకుంటున్న గాడి ప్రవీణ్‌మార్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ)/ పీర్జాదిగూడ, ఫిబ్రవరి 16 : హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని చెరువుల సంరక్షణ, అభివృద్ధి పురోగతిని పరిశీలించేందుకు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా గాడి ప్రవీణ్‌కుమార్, ప్రభుత్వ రెవెన్యూ ప్లీడర్ టి.శ్రీకాంత్‌రెడ్డి నేతృత్వంలో కమిటీ సభ్యుల బృందం శుక్రవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువును స్థానిక మేయర్ వెంకట్‌రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పెద్ద చెరువు (మినీ ట్యాంక్) అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం చెరువు అభివృద్ధి, సంరక్షణతో పాటు అన్యాక్రాంతం కాకుండా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ హద్దులు ఏర్పాటు చేయడం, ఆక్రమణలపై తీసుకోవాలసిన చర్యలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ వెంకట్ రెడ్డి చెరువు వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను ప్రత్యేక బృందానికి వివరించారు. మొదటి దశలో హెచ్ఎండీఏ నిధులు సుమారు రూ.13.5 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని, రెండవ దశలో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు చెరువు సంరక్షణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రజలను వరద ముంపు నుంచి రక్షించాలనే ఉద్దేశంతో ఎస్ఎన్‌డీపీ ద్వారా బోడుప్పల్, ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో రూ.110 కోట్లతో స్ట్రాం వాటర్ డ్రైయిన్ నిర్మాణ పనులు చేపట్టామని, ఆ పనులు పూర్తయితే చెరువును పూర్తిగా శుద్ధి చేసి డ్రైనేజీ నీటిని చెరువులో కలవకుండా చేయడంతో పాటు మూసి వద్ద ఏర్పాటు చేసిన ఎస్‌టీపీ ద్వారా డ్రైనేజీ నీటిని శుద్ధి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిశేశ్వర్‌రావు, ఎస్ఎన్‌డీపీ ఎస్ఈ ఆనంద్, డీఈ పవన్, ఇరిగేషన్ డీఈఈ ఉషారాణి, ఏఈ పరమేశ్, తాసీల్దార్ హసీన తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ భాషాభివృద్ధి జాతీయ మండలి సభ్యుడిగా మెహక్

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 16 : విశ్రాంత పాత్రికేయుడు, ప్రముఖ ఉర్దూ, తెలుగు అనువాదకుడు మెహక్ హైదరాబాదీ.. పీవీ సూర్యనారాయణ మూర్తి కేంద్ర విద్యాశాఖలోని ఉర్దూ భాషాభివృద్ధి జాతీయ మండలి సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ మండలి డైరెక్టర్ ప్రొఫెసర్ ధనుంజయ్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ మెహక్ మూడేండ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారని వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరంకు చెందిన పీవీఎస్ మూర్తి 36 ఏండ్లపాటు పలు ప్రధాన దిన పత్రికల్లో పనిచేసి 2021లో ఉద్యోగ విరమణ చేశారు. ప్రముఖ ఉర్దూ రచయితల కథా సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు అందించారు.

స్టార్ క్యాన్సర్ సెంటర్‌కు రెండు ప్రతిష్టాత్మక అవార్డులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): అత్యాధునిక పద్ధతులతో క్యాన్సర్ స్క్రీనింగ్, ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను స్టార్ హాస్పిటల్ క్యాన్సర్ సెంటర్‌కు రెండు ప్రతిష్టాత్మకమైన అవార్డులు దక్కాయి. న్యూ ఢిల్లీలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ అండ్ వెల్-బీయింగ్ (ఐహెచ్‌డబ్ల్యూ)కౌన్సిల్ నిర్వహించిన 5వ క్యాన్సర్ సమ్మిట్‌లో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మాజీ సంయుక్త కార్యదర్శి సుజయ కృష్ణ చేతుల మీదుగా స్టార్ హాస్పిటల్ క్లినికల్ డైరెక్టర్, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ విపిన్ గోయల్ ఈ రెండు అవార్డులను అందుకున్నారు.

కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా క్రికెట్ పోటీలు

ఆర్‌టీఐ మాజీ కమిషనర్ డాక్టర్ మహ్మద్ అమీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ట్రోఫీని గెలుపొందిన అయాన్ మీర్జా క్రికెట్ క్లబ్ సభ్యులకు ట్రోఫీని అందజేస్తున్న మాజీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు

అబిడ్స్, ఫిబ్రవరి 16 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆర్‌టీఐ మాజీ కమిషనర్ డాక్టర్ మహ్మద్ అమీర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్రికెట్ పోటీలను నిర్వహించారు. విజయనగర్ కాలనీలోని హాకీ గ్రౌండ్స్‌లో ఈ నెల 8వ తేదీన ప్రారంభమైన క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. వంద క్రికెట్ టీమ్‌లు తలపడిన ఈ టోర్నీలో ఫస్ట్‌లాన్సర్‌కు చెందిన అయాన్ మీర్జా క్రికెట్ క్లబ్ మొదటి స్థానంలో నిలిచి ట్రోఫీని కైవసం చేసుకున్నది. మాజీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు విజేతలకు ట్రోఫీతో పాటు యాభై వేల నగదు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు మాట్లాడుతూ దేశంలోనే తిరుగులేని నాయకుడు కేసీఆర్ అన్నారు. మహ్మద్ అమీర్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉబేద్, షహీన్ ఖాన్, కలీం ఖాన్, పర్వేజ్, బషీర్, ఉపేందర్ రెడ్డి, అన్వర్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీకి కూలీల కొరత

జాబ్ కార్డులు 17,832 మందికి.. పనిచేస్తున్నది 160 మంది మాత్రమే

మేడ్చల్, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ) : జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీల కొరత ఏర్పడింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని 61 గ్రామ పంచాయతీలలో వంద రోజుల పనిని అందించి గ్రామీణ పేదలకు జీవనోపాధి కల్పించడమే ఉపాధి హామీ పథకం ఉద్దేశ్యం. అయితే జిల్లాలో ఉపాధి పథకం అందుకు బిన్నంగా మారింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల జాబుకార్డులు 17, 832 ఉండగా 160మంది కూలీలు మాత్రమే పనిచేస్తున్నారు. దీంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. అయితే కూలీల కొరత తీర్చాలని అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి మండలం నుంచి సుమారు వంద మంది కూలీలు ఉండాలని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు.